


## భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -120 ఆదివారం 20 జూలై 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## హైకోర్టు సిజెగా జస్టిస్ అపరేశ్ కుమార్ ప్రమాణం

**రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ - సిఎం రేవంత్ హాజరు**



**హైదరాబాద్,జూలై19(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్ లో మధ్యాహ్నం 12:30 గంటలకు జస్టిస్ ఏకే సింగ్ తో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు, డీజీపీ, హైకోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ మంత్రులు తదితరులు హాజరయ్యారు. కాగా తెలంగాణ మిగతా2లో...



## కులగణనతో బిసిల అభ్యున్నతి..

# సామాజిక న్యాయం

**- తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా సిఎం అభివర్ణన**

**- ప్రభుత్వానికి నివేదిక అందచేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి**

**హైదరాబాద్,జూలై19(జర్నలిస్ట్ వార్త):** : రాష్ట్రం లో జరిగిన కులగణన కేవలం డేటా సేకరణ కాదని.. ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి, సామాజిక న్యాయం అమలు చేసేందుకు కులగణన ఉపయోగపడుతుందన్నారు. కులగణనపై సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని నిపుణుల కమిటీ- ఎంసీహెచ్ఆర్‌డీలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమైంది. 300 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. కులాల వారీగా వెనుకబాటుతనాన్ని విశ్లేషించిన కమిటీ-.. కొత్త పాలసీలతో పాటు- ప్రస్తుత విధానాలను మెరుగుపరిచేందుకు అవసరమైన సూచనలను నివేదికలో పొందుపర్చింది. కమిటీ సూచనలపై కేబినెట్‌లో చర్చించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుంది. మిగతాది 2లో...

## నగరంలోని కాలుష్యకారక పరిశ్రమల తరలింపు

**ఓఆర్ఆర్ అవతలికి వేగంగా తరలించాల్సిందే**

**ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి**




## జూబ్లీహిల్స్ గెలుపు మాదే: పిసిసి చీఫ్




## 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి

**750 కోట్లతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్**

**శరవేగంగా సాగుతున్న కోచ్ ఫ్యాక్టరీ పనులు**

**వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారీ**

**పనులను పరిశీలించిన అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి**





**హనుమకొండ,జూలై19(జర్నలిస్ట్ వార్త):** ఖాజీపేట రైల్వే మానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్ట్ వల్ల చాలా మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. దేశంలోనే ఇది.. పెద్ద రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ అని.. వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారవుతాయని మంత్రి వెల్లడించారు. 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభం అవుతుందని.. కాజీపేట నుంచి త్వరలోనే 150 లోకోమోటివ్‌లు కూడా ఎగుమతి అవుతాయని కేంద్రమంత్రి చెప్పారు. త్వరలోనే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని రైల్వే మంత్రి చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారతీయ రైల్వేలు పురోగమిస్తున్నాయని మంత్రి వెల్లడించారు. మిగతా2లో...

## హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా ...

**బిఆర్ఎస్ నుంచి రావడానికి అనేక కారణాలు**

**పదవుల కోసం ఏనాడూ పార్టీ మారలేదు**

**అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి అనేకులు కుట్ర**

**కొందరు కడుపులో కత్తులు పెట్టుకుని మాట్లాడుతారు**

**ఇక నుంచి స్ట్రేట్ ఫైట్..నో స్ట్రేట్ ఫైట్**


**హుజారాబాద్ కార్యకర్తలతో ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు**



**హైదరాబాద్,జూలై19(జర్నలిస్ట్ వార్త):** హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా అని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హుజూరాబాద్ నుంచే అనేక పోరాటాలు చేశామన్నారు. కొందరు సామాజిక మధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి నుంచి బయటికి రావడానికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదని చెప్పారు. హైదరాబాద్‌లోని శామీర్‌పేటలో హుజూరాబాద్ భాజపా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్‌కు నా నిర్ణయాలు మొహమాటం లేకుండా చెప్పాను. గతంలో హుజూరాబాద్ ఉపఎన్నికల్లో ప్రజల ఆత్మగౌరవం గెలిచింది. నేను అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా. గతంలో హుజూరాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో నా ఓటమికి చాలా మంది కుట్రలు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నా అడుగు పడని గ్రామాలు లేవు. నేను పోరాటాలు చేస్తే కరీంనగర్ ప్రజలు అండగా ఉండేవారు. హుజూరాబాద్ గడ్డలో ప్రతి గ్రామంలోని వార్డు సభ్యుడిని గెలిపిస్తామని ఈటల తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉంటానని, వారిని కడుపులో పెట్టుకుని కాపాడు కుంటానని అన్నారు. ఇదే సందర్భంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. హుజురాబాద్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శామీర్‌పేట్‌లోని ఈటెల రాజేందర్ ఇంటికి శనివారం కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. వారిని ఉద్దేశించి రాజేందర్ మాట్లాడారు. హుజురాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా అని మిగతా2లో...

## ఏపీ మద్యం స్కామ్..

## వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్..!






## జూరాల ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద.. 23 గేట్లు ఎత్తివేత

**మహబూబ్‌నగర్,జూలై19(జర్నలిస్ట్ వార్త):** జూరాల ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో అధికారులు ప్రాజెక్టు 23 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జూరాలకు 1.15 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, 1.22 లక్షల క్యూసెక్కుల వరద దిగువకు వెళ్తున్నది. ఇందులో స్పిల్‌వే ద్వారా మిగతా2లో...



## ఫోన్ ట్యాపింగ్ కేసు

**- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు**

**హైదరాబాద్,జూలై19(జర్నలిస్ట్ వార్త):** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో విచారణలో భాగంగా మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ మిగతా2లో...

## భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

**హైదరాబాద్ వాసులకు మంత్రి పొన్నం సూచన**



అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# కులగణనతో బిసిల అభ్యున్నతి..సామాజిక న్యాయం

(మొదటి పేజీ తరువాయి)

వెనుకబాటుతనంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య తేడాలు, వాటికి కారణాలను కూడా అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమైందని.. దేశానికి రోల్ మోడల్‌గా మారుతుందని నిపుణుల కమిటీ అభిప్రాయ పడింది.రాష్ట్రంలో చేపట్టిన కులగణనను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ- ప్రభుత్వానికి తమ నివేదికను సమ ర్పించింది. ఎంసీహెచ్‌ఆర్డీలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో ఇండిపెండెంట్ ఎక్స్పర్ట్ వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణులు సమావేశమయ్యారు. సీఎంతో పాటు- డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు సిఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సాంఘీక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఈ.శ్రీధర్, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. శరత్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వర్కింగ్ గ్రూప్ ఛైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కంచె అయిలయ్య, సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, డా. సుఖదేవ్ తొరాట్, నిఖిల్ డే, ప్రొఫెసర్ భాంగ్య భూక్య, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ జీన్ డ్రెజ్, ప్రొఫెసర్ థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి ఈ సందర్భంగా తమ నివేదికను అందించారు. ఈ సర్వే సైంటిఫిక్ అని నిరూపిత మైందని, తెలంగాణ నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమని, దేశానికి రోల్ మోడల్ గా మారుతుందని నిపుణుల కమిటీ- అభిప్రాయపడింది. నిపుణుల కమిటీ- సమర్పించిన నివేదికలోని అంశాలను, సూచనలను కేబినెట్ లో చర్చించి ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటు-ంది. మొదటి దశలో 2024 నవంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు 50 రోజుల పాటు- రాష్ట్రమంతటా సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం జనాభాకు చెందిన సమాచారం సేకరించేందుకు ప్రతి జిల్లాలో ప్రతి 150 కుటుంబాలను ఒక బ్లాక్ గా ఎంచుకుంది. ఒక్కో బ్లాక్ కు ఒక ఎన్యుమరేటర్ను, ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ను నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా 1,03,889 మంది ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లతో శాస్త్రీయంగా సర్వే చేయించింది. మొదటి విడతలో రాష్ట్రంలో రాష్ట్రంలో 96.9 శాతం కుటు-ంబాలను సర్వే చేసి ఆయా కుటుంబాల వివరాలను 36 రోజుల్లో డేటా ఎంట్రీ- చేయించింది. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ చేసిన కుటు-ంబాలు కొన్ని వేర్వేరు కారణాలతో సర్వేలో తమ వివరాలు నమోదు చేయకపోవటంతో ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రెండో విడతలో వివరాల నమోదుకు అవకాశం కల్పించింది. మీ సేవా కేంద్రాలు, జీహెచ్‌ఎంసీ, ఎంపీడీవో ఆఫీసులు, వెబ్సైట్ ద్వారా తమ వివరాలకు నమోదు చేయించింది. ఈ సర్వే వివరాల నివేదికను ప్రభుత్వం అసెంబ్లీకి సమర్పించింది. సర్వే ఫలితాలను అధ్యయనం చేసి విధాన నిర్ణయాలను రూపొందించేందుకు వీలుగా సర్వే డేటాను విశ్లేషించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్ర్య నిపుణుల వర్కింగ్ గ్రూప్ను ఏర్పాటు చేసింది. సర్వే ఫలితాలను విశ్లేషించి వివరణాత్మక నివేదికను అప్పగించే బాధ్యతను ఈ నిపుణుల కమిటీకి అప్పగించింది. వివిధ దఫాలుగా సమావేశాలు జరిపిన కమిటీ- డేటాను సేకరించిన పద్ధతి నిశితంగా ఉందని గుర్తించింది. ప్రభుత్వ విధానాల రూపకల్పనతో పాటు- ఇప్పుడు అమల్లో ఉన్న విధానాలను మెరుగుపరిచేందుకు, సామాజిక న్యాయం, సామాజిక సాధికారత మరియు వెనుకబడిన బలహీనవర్గాల వర్గాల అభ్యున్నతిని మెరుగు పరిచేందుకు సహాయపడుతుందని సూచించింది.

# నగరంలోని కాలుష్యకారక పరిశ్రమల తరలింపు

- **ఓఆర్‌ఆర్ అవతలికి వేగంగా తరలించాల్సిందే**
- **ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి**

**హైదరాబాద్,జూలై19(జర్నలిస్ట్ వార్త):** :ఓఆర్‌ఆర్ లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమలన్నిటిని ఔటర్ రింగ్ రోడ్డుకు వెలుపల తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణ సమావేశంలో మంత్రులు, కమిటీ- సభ్యులైన ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులు పాల్గొన్నారు. పరిశ్రమల తరలింపునకు సంబంధించి విధి విధానాలు, తరలింపు కేలండర్ ను రూపొందించాలని, తరలింపు ప్రక్రియకు తుది గడువును ఖరారు చేయాలని సబ్ కమిటీ- సభ్యులు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ




ఆధ్వర్యంలో ఉన్న రాజీవ్ స్వగృహ పథకం కింద వివిధ దశల్లో ఉన్న ఇల్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఉన్న ఖాళీ స్థలాల విక్రయాలకు సంబంధించి సమావేశంలో సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో కొనసాగే బహిరంగ వేలం ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సబ్ కమిటీ- సభ్యులు సూచించారు.సామాన్యులు, మధ్య తరగతి వర్గాలకు ఇల్లు అందుబాటులో ఉండేలా హౌసింగ్ బోర్డు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. గత నెల రోజుల వ్యవధిలో వివిధ శాఖల ఆదాయాల పెరుగుదలపై ఆయా శాఖలో ఉన్న అధికారులు సమావేశంలో నివేదిక సమర్పించారు. కమర్షియల్ టాక్స్ శాఖలో 1.8 శాతం, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖలో 3.6 శాతం, గనుల శాఖలో 7శాతం ఆదాయం పెరుగుదల ఉన్నట్టు- అధికారులు మంత్రులకు నివేదించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రదీప్ కుమార్ సుల్తానియా, పరిశ్రమల శాఖ స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, మెట్రోపాలిటన్ ఏరియా నగర అభివృద్ధి శాఖ సెక్రటరీ,ఇలంబర్తి, హెచ్‌ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్, గనుల శాఖ కమిషనర్ శశాంక, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, టిజిటిడిసి మేనేజింగ్ డైరెక్టర్ వల్లూరు క్రాంతి, డిప్యూటీ- సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి

(మొదటి పేజీ తరువాయి)

కాజీపేటలో 750 కోట్ల రూపాయలతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పనుల పరిశీలన నిమిత్తం శనివారం కేంద్రమంత్రులు యూనిట్‌ను సందర్శించారు. తెలంగాణలో ఇదో పెద్ద ప్రాజెక్టు అని చెప్పిన కేంద్రమంత్రి.. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. అనంతరం అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ..కాజీపేటలో మెగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం నిర్మిస్తోందని..పనులు వేగంగా సాగుతున్నా యని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని.. ఆ కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. భవిష్యత్తులో కాజీపేట ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. వరంగల్ ప్రజల కోరికను ప్రధాని నరేంద్ర మోడీ నెరవేర్చారని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కాజీపేట రైల్వేకోచ్ పరిశ్రమ అనేది వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ అనేది 40 ఏళ్ల పోరాటమని, పివి నరసింహారావు కూడా కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ కోసం ప్రయత్నించారని కిషన్ రెడ్డి అన్నారు. రైల్వే వ్యాగన్లు, కోచ్ లు, ఇంజిన్ల తయారీ పరిశ్రమను కాజీపేటకు ప్రధాని మంజూరు చేశారని, మోడీ ఏదైనా మాట ఇస్తే.. తప్పకుండా నెరవేరుస్తారని పేర్కొన్నారు.మోడీ గ్యారెంటీకి ప్రతిరూపమే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అని కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని స్వయంగా భూమిపూజ చేశారని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీతో 3 వేల మందికి నేరుగా ఉపాధి కల్పిస్తామని, తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నాం అని తెలియజేశారు. వరంగల్ కు ఎయిర్ పోర్టు కూడా ఇప్పటికే రావాల్సి ఉందని, ఎయిర్ పోర్టుకు భూములివ్వాలని గతంలో మాజీ సిఎం కెసిఆర్ ను కోరామని చెప్పారు. భూసేకరణ గురించి ఈ ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నామని, ఎంత త్వరగా భూములిస్తే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు పూర్తవుతుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాజీపేట మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తెలంగాణ ప్రజల చాలా ఏళ్ల కల అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

# హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా ...

(మొదటి పేజీ తరువాయి)

ఉద్ఘాటించారు. ఇక నుంచి అక్కడ స్ట్రేట్ ఫైట్ ఉంటుందని.. స్ట్రేట్ ఫైట్ మాత్రం ఉండదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. అప్పుడు కేసీఆర్ తన విషయంలో చేసింది అదేనని గుర్తుచేశారు. అయినా హుజురాబాద్ బిడ్డలు తనను కాపాడుకున్నారని ఉద్ఘాటించారు. తాను అలాగే వారిని కాపాడుకుంటానని మాటిచ్చారు. దక్షిణ భారతదేశంలో తన నియోజకవర్గానికి నేరుగా వచ్చి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశం పెట్టారని ఎంపీ ఈటెల రాజేందర్ గుర్తుచేశారు. శత్రువుతో కొట్లాడవచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకొనే వారితో పోరాటం చేయ లేమని విమర్శించారు. భారతీయ జనతా పార్టీలో అన్నిరకాల అంశాలని పరిగణనలోకి తీసుకుంటారనే ఈ పార్టీలో చేరానని చెప్పుకొచ్చారు. తెలంగాణలో తాను తొక్కని ఇంటి గడప లేదని.. తనకు తెలియని వారు లేరని... బీసీ బిడ్డగా తాను మంత్రి పదవులు పొందానని గుర్తుచేశారు. మనమంతా దేశ ధర్మం కోసం కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని.. ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని విమర్శించారు. కచ్చితంగా హుజురాబాద్ వస్తా.. మీ వెంట ఉంటానని హామీ ఇచ్చారు. తనను ఏడుసార్లు గెలిపించారని... ఎవరికీ భయపడేది లేదని రాజేందర్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో చిన్న మనస్కులు, కురుస మనస్తత్వం ఉన్న వాళ్లు ఉంటారని తెలిపారు. వాళ్లు కడుపులో కత్తులు పెట్టుకొని ఉంటారుని.. అలాంటిది వారితో యుద్ధం చేయడం కష్టమే కానీ ఎదురెళ్లి నిలబడాలని చెప్పుకొచ్చారు. ఇక నుంచి హుజురాబాద్‌లో ప్రతి మండలానికి ఒక కార్యా లయం ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ,కేసీఆర్ లాంటి వాళ్లతో తాను కొట్లాడానని గుర్తుచేశారు. సముద్రంలో తుఫాన్ వచ్చే ముందు సైలెంట్‌గా ఉంటదని చెప్పుకొచ్చారు. తన లాంటి వాళ్లు మాట్లాడితే సమాజం రియాక్ట్ అవుతుందని.. తాను ప్రజల నుంచి వచ్చిన వాడినని, ప్రజలే తనకు న్యాయ నిర్ణేతలని ఈటెల స్పష్టం చేశారు.

# జూరాల ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద.. 23 గేట్లు ఎత్తివేత

(మొదటి పేజీ తరువాయి)

89,976 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 28,749 క్యూసెక్కులు, నెట్టెంపాటు లిఫ్ట్‌కు 750 క్యూసెక్కులు, భీమా లిఫ్ట్‌కు 1400 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ ఎత్తిపోతలకు 315 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు.ఇక జూరాల ప్రాజెక్టు మొత్తం నీటిమట్టం 318.51 మీటర్లు కాగా ప్రస్తుతం 317.420 మీటర్లు ఉన్నది. జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలకు గాను ఇప్పుడు 7.498 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.

# కార్ల షోరూమ్‌లోకి వరద

**హైదరాబాద్,జూలై19(జర్నలిస్ట్ వార్త):** భారీ వర్షంతో రసూల్‌పురలోని పైగా కాలనీ విమాన నగర్‌లో వరద బీభత్సం సృష్టించింది. ఓ కార్ల షోరూమ్‌లోకి 4 అడుగుల మేర వరద చేరింది. దీంతో అందులో పనిచేస్తున్న సుమారు 30 మంది సిబ్బంది చిక్కుకున్నారు. తమను రక్షించాలని పోలీసు, డీఆర్ఎఫ్, హైడ్రా అధికారులకు షోరూమ్ సిబ్బంది సమాచారం ఇచ్చారు. హైడ్రా బృందం రంగంలోకి దిగి షోరూమ్ వెనుక వైపు నుంచి వారిని తరలించారు. బోట్ల ద్వారా వారిని బయటకు తీసుకొచ్చారు.

# హైకోర్టు సిజెగా జస్టిస్ ఆపరేశ్ కుమార్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)



హైకోర్టు ఏర్పాటైన తర్వాత జస్టిస్ ఏకే సింగ్ ఏడవ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యారు. త్రిపుర హైకోర్టు సీజేగా పనిచేస్తున్న ఆయన బదిలీపై తెలంగాణకు వచ్చారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన జస్టిస్ సుజయ్ పాల్ కోల్ కతా హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ 1965 జులై 7న జన్మించారు. ఆయన ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్‌ఎల్ బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు ఉత్తర ప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. 2001 లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012 జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ- ఎగ్జిక్యూటివ్ చైర్మన్ గా 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. 2023 ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు సీజేగా పదోన్నది పొందగా తాజాగా ఆయనను తెలంగాణ హైకోర్టుకు సీజేగా నియమిస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.

# జూబ్లీహిల్స్ గెలుపు మాదే: పిసిసి చీఫ్



**హైదరాబాద్,జూలై19(జర్నలిస్ట్ వార్త):** :జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థిని పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయిస్తుందని అన్నారు. ఎవరు పోటీలో ఉన్నా కాంగ్రెస్ విజయం లక్ష్యంగా కృషి చేస్తామని అన్నారు. బనకచర్ల విషయంలో హరీశ్‌రావు అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ప్రజల ఆకాంక్షల మేరకే తెలంగాణలో పాలన జరుగుతోందని వివరించారు. నిత్యం విమర్శలే లక్ష్యంగా హరీష్ రావు ఎజెండాగా ఉందన్నారు. అంతకుముందు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మురళీగౌడ్, సంజయ్‌గౌడ్ పార్టీలో చేరారు. వారికి మహేశ్‌కుమార్ గౌడ్ కండువా కప్పి ఆహ్వానించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

(మొదటి పేజీ తరువాయి)

నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ అధికారులు నోటీసులు అందించారు. నోటీసు అందుకున్న రెండు రోజుల్లో ఉదయం 11 నుండి సాయంత్రం 6 గంటల్లోపు వాగ్మూలం ఇచ్చేందుకు తమ కార్యాలయానికి రావాలని పేర్కొన్నారు. కాగా సిట్ నోటీసులపై ప్రవీణ్ కుమార్ స్పందించలేదు. వాగ్మూలం ఇచ్చేందుకు ఆయన నిరాకరించినట్లు- తెలుస్తోంది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వాల్సి వస్తుందనే నిరాకరిస్తున్నట్లు- సమాచారం. అయితే ఈనెల 14 న ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు ఇవ్వగా ఆయన ఇంకా స్పందించలేదు. గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో.. బీఆర్ఎస్ ప్రభుత్వం తన ఫోన్ ను హ్యాక్ చేస్తుందని, ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడుతుందని కేంద్ర ఎన్నికల సంఘంతో డీజీపీకి ఆయన ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. వాటి ఆధారంగానే ప్రవీణ్ కుమార్‌కు నోటీసులు ఇచ్చారు.

# భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

- **హైదరాబాద్ వాసులకు మంత్రి పొన్నం సూచన**



**హైదరాబాద్,జూలై19(జర్నలిస్ట్ వార్త):**హైదరా బాద్‌లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. జిహెచ్‌ఎంసి విభాగం ప్రత్యేక చర్యలు తీసుకుందని అన్నారు. హైదరాబాద్‌లో వర్షాలపై స్వయంగా ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ఎక్కడైనా ఇబ్బందుల ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇప్పటికే జీహెచ్‌ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్, పోలీస్ కమిషనర్, వాటర్ వర్క్, ఇతర అధికారులను అప్రమత్తం చేసినట్లు- చెప్పారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 25 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జాప్యం లేకుండా త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# ఏపీ మద్యం స్కామ్..

## - వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్..!



**విజయవాడ,జూలై19(జర్నలిస్ట్ వార్త):** : ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్ అయ్యారు. మిథున్‌రెడ్డికి నోటీసులు ఇచ్చి అరెస్ట్ చేశారు పోలీసులు. అరెస్ట్‌పై ఎంపీ కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చిన సిట్ అధికారులు.. కోర్టుకు హాజరుపరిచే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో మిథున్‌రెడ్డి ఏ-4 నిందితుడిగా ఉన్నారు. కాగా, ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు శనివారం మిథున్ రెడ్డిని విచారణకు పిలిచి దాదాపు ఐదు గంటలకు పైగా విచారించారు. డొల్ల కంపెనీల నుంచి అంతిమ లబ్ధిదారునికి ముడుపులు చేర్చడంపై మిథున్ రెడ్డిని ఎక్కువగా ప్రశ్నించినట్లు- తెలుస్తోంది. మిథున్‌రెడ్డి విచారణ ఈ కేసులో కీలకంగా భావిస్తున్న పోలీసులు.. లిక్కర్ కేసు ప్రాథమిక చార్జ్‌షీట్లను కోర్టుకు తీసుకెళ్లారు. 300 పేజీలతో కూడిన ఈ చార్జ్‌షీట్‌లో 100కు పైగా నివేదికలు పొందిపరిచినట్టు- సమాచారం. రూ.62 కోట్లు- సీజ్ చేసినట్టు- సిట్ అధికారులు చార్జ్‌షీట్‌లో పేర్కొన్నట్టు- తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకూ 268 మంది సాక్షులను సిట్ విచారించినట్లు- తెలుస్తోంది. ఇలా ఉండగా, ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి, 2019-2024 మధ్య ꠰ాఈ ప్రభుత్వ హయాంలో జరిగిన రూ. 3,200 కోట్ల అక్రమాలకు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఎంపీ మిథున్ రెడ్డితో కలిపి ఇప్పటి వరకు 12 మంది అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఇప్పటివరకూ మొత్తం 33 మందిపై ఆరోపణలు ఉండగా, మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి వంటి వాళ్లు ఇంకా అరెస్ట్ కాలేదు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతున్నందున త్వరలో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉంది.

# చికిత్స పొందుతూ యువకుడి మృతి



**పర్వతగిరి/జూలై19(జర్నలిస్ట్ వార్త):** చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని రోల్లకల్లు గ్రామంలో జరిగింది. ఎస్ఐ ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన నాల్లం మూర్తి (24) భూ వివాదంలో పెద్ద మనుషులతో మనస్పర్ధలు రావడంతో ఈ నెల 13న పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు మృతుడి తాత కొమరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

# పాఠశాలలో బోనాల పండుగ ఉత్సవాలు




**రాయపర్తి/జులై19(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో శనివారం ముందస్తు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు బోనాలను తలపై పెట్టుకొని ఊరేగింపు నిర్వహించారు. పోతరాజు విన్యాసాలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు ఎనగంధుల సంతోష్ మాట్లాడుతూ బోనాల పండుగ ఆషాఢ మాసంలో జరుపుకొనే ముఖ్యమైన పండుగ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సంస్కృతి సంప్రదాయాలకు పెట్టింది పేరు అన్నారు. సంప్రదాయాలను కాపాడుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. పాఠశాల డైరెక్టర్లు పోగులకొండ వేణు, బోమ్మెర కళ్యాణ్, ఉపాద్యాయులు రెంటాలరాజీరెడ్డి, సునీత, శ్రీవాణీ, సుమలత, పద్మ, చైతన్య, రేష్మ, శైలజ తదితరులు పాల్గొన్నారు

# చీకటి వంశీ నాథ్ కి ఘన నివాళి అర్పించిన బీజేపీ నేతలు





**సత్తుపల్లి/జూలై19(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి మండలంలో యాతాల కుంట గ్రామంలో బిజెపి కార్యకర్త చీకటి వసంతరావు అన్న చీకటి శ్రీనివాసరావు కుమారుడు చీకటి వంశీ నాథ్ దశ దిన కర్మ శనివారం నిర్వహించగా బిజెపి నీదలు హాజరై వంశీనాథ్ కి గాని వాళ్ళ అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ వి రమేష్ , నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ ని వీరంరాజు, జిల్లా కార్యదర్శులు నాయుడు రాఘవరావు, మున్నా మిశ్రా, మండల పట్టణ అధ్యక్షులు బానోతు విజయ్, శాలి శివ కృష్ణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంట నాగస్వామి, జిల్లా నాయకులు చిన్ని కృష్ణ, దొడ్డపనేని కృష్ణయ్య,సీనియర్ నాయకులు పాలకొల్లు శ్రీనివాస్ మంద శివ యాదవ్, రహీమ్ తుల్లా, గణేష్, వేముల లక్ష్మీనారాయణ, నర్సింహ మూర్తి, ఆచంట సుబ్రమణ్యం, పమ్మి నరసింహ రావు, తదితరులు పాల్గొన్నారు.

# శారీరక మార్పులు, బాల్య వివాహాలపై అవగాహనా అవసరం




**పర్వతగిరి/జూలై19(జర్నలిస్ట్ వార్త):** సూపర్ నోవా శిబిరంతో సామాజిక అవగాహన, శారీరక మార్పులు, బాల్య వివాహాలపై అవగాహనా అవసరమని హెచ్ ఎం సాంబయ్య అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాలలో సూపర్ నోవా శిక్షణ శిబిరాన్ని ఈ నెల 10 నుంచి 19 వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిబిరంలో 8,9 తరగతుల విద్యార్థులకు జీవిత నైపుణ్యాలు, లింగ సమానత్వం, మానసిక ఆరోగ్యం, శారీరక మార్పులు, బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలు వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పీ ఈ టీ చందూలాల్, ఉపాధ్యాయులు దేవేందర్, శ్రీలత, పుష్పలత, తులసియా పాల్గొన్నారు.

# విఠల్ రావు పార్థివ దేహం వద్ద నివాళులర్పించిన టిడిపి నేతలు



**మధిర/జూలై19(జర్నలిస్ట్ వార్త):** మధిర పట్టణానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు యలమంచలి విఠల్ రావు శనివారం అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతి వార్త తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం,రావి కోటేశ్వరరావు, మల్లాది హనుమంతరావు, వట్టికొండ రామ్మోహనరావు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ములకలపల్లి వినాయకుమార్ విఠల్ రావు పార్దేవ దేహాన్ని సందర్శించి పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబానికి సానుభూతిని తెలిపారు.

# నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటా

**- ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి. - ఐఐటి విద్యార్థినికి 10000 ఆర్థిక సహాయం**

**రాయపర్తి/జులై19(జర్నలిస్ట్ వార్త):** నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఎల్లవేళలా అండగా ఉంటూ ఆర్థిక సహాయం అందజేస్తానని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కిష్టాపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గిద్దె మైపాల్ కూతురు గిద్దె సుస్మిత ఐఐటి వారణాసి లో సీటు సాధించింది. నిరుపేద కుటుంబానికి సుష్మిత ఉన్నత చదువుల కోసం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ తరుపున 10 వేల రూపాయలు,మాజి ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ సుష్మిత ఉన్నత చదువులు చదివి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించి పేద వారికి సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాల మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గట్టు నర్సింహా చార్యులు,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపల్లి సంతోష్ గౌడ్,ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్,సంకినేని నవీన్, సజ్జన్,భూక్య క్రాంతి,సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, చందు లక్ష్మన్, ఐత జంపి, పిరని రాజు,కేమిడి యాదగిరి,చెన్నబోయిన సమ్మయ్య, గిద్దె యాకయ్య, ఈదురు బిక్షపతి, ఈదురు యాకయ్య, వేల్పుల ఐలయ్య, వల్లపు ప్రవీణ్, వంశీ, వెంకటేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# విద్య సంస్థల బంద్ ను విజయవంతం చేయండి

**నర్సంపేట/జూలై19(జర్నలిస్ట్ వార్త):** జూలై 23 నా విద్య సంస్థల బంద్ ను విజయవంతం చేయ్యాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారథి పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్. నరేష్ అన్నారు. శనివారంనర్సంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారథి పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్. నరేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు,ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకోడం కారణంగా అధికారాన్ని కోల్పోయింది. కెసిఆర్ ను గద్దె దించే పోరాటల్లో ఈ వామపక్ష విద్యార్థి సంఘాలు ప్రధాన పాత్ర పోషించాయన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదలు మేము చేయము పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు బకాయిలను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామని,విద్య రంగానికి 15శాంతం నిధులు కేటాయిస్తామని,నిరుద్యోగ సమస్య




తీరుస్తామని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని అధికారంలోకి వచ్చిన. రేవంత్ రెడ్డి సర్కార్ 2 సంవత్సరలు కావొస్తున్న కూడ ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయకపొగ కనీసం విద్య రంగం ఎదురకొంటున్న సమస్యలపై ఒక సమీక్షా నిర్వహించకుండా ఇప్పటివరకు విద్య శాఖ మంత్రిని నియమించకుండా,ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ ప్రవేట్ కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ విచ్చలవిడిగా ప్రవేట్ యూనివర్సిటీలకు అనుమతులిస్తూ పేద,మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రకు తెరలేపుతూన్నారన్నారు.. ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని ఇచ్చిన హామీలను అమలు చేస్తూ,ఎలాంటి పెండింగ్ బకాయిలు పెట్టకుండా,విద్య రంగంలో ఉన్నా అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ,ఫీజు నియంత్రనా చట్టం తీసుకోస్తు, విద్యార్థులందరికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని మరియు జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ నెల 23 న తలపెట్టిన విద్య సంస్థల బంద్ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని బంద్ ను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమలో ఎస్ ఎఫ్ ఐ డివిజన్ కార్యదర్శి పైస గణేష్, పి డి ఎస్ యు డివిజన్ అధ్యక్షులు రవి ఏఐఎస్ఎఫ్ నాయకులు పవన్ వరుణ్ వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కిరణ్, క్రాంతి ప్రవలిక కళ్యాణి శ్వేత రజిని నాగేంద్ర,గౌతమ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తితో ఆర్థిక ప్రగతి

## ఎమ్మెల్యే రాందాస్ నాయక్






**వైరా/జూలై19(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకంలో మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధిస్తారని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తెలిపారు. శనివారం వైరా వ్యవసాయ మార్కెట్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహిస్తే వైరా నియోజకవర్గంలో నుంచి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు స్వయం ఉపాధి కల్పించే విధంగా వారిని కోటేశ్వరరావు చేయాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు రుణాలు ఇస్తూ వారిని వ్యాపారవేత్తలుగా చేయాలని ఉద్దేశంతో అనేక వ్యాపారాలను మెప్మాలు ఐకేపీల ద్వారా డ్వాక్రా సంఘాలను అభివృద్ధి చేసే వారి యొక్క పురోగతి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మీ అందరి అభివృద్ధి కోసం వైరా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున మీ అందరికీ అండదండలుగా ఉంటానని అక్క చెల్లెమ్మలకు హామీ ఇచ్చారు. డా క్రా సంఘాల మహిళలకు పెట్రోల్ బంకులు స్వయం ఉపాధి యూనిట్లు అందించే వారి యొక్క ఆర్థిక పురోగతికి రాష్ట్ర ప్రభుత్వం దోహదపడుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మీరు అందరూ ఈ యొక్క సదవకాశాన్ని వినియోగించుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ శ్రీ నాయుడు సత్యనారాయణ, వైరా, కొణిజర్ల సొసైటీ చైర్మన్లు బొర్రా రాజశేఖర్, చెరుమల్లి రవి, డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , డి ఎస్ ఓ శైలజ , పిడి, మెప్మా సంఘాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణ రావు, ఏన్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేందర్ , సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగీలాల్ నాయక్ , మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, పొదిల హరినాథ్ , కొణిజర్ల మాజీ ఎంపీపీ గోసు మధు , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, బోళ్ళ గంగారావు, పాలేటి నరసింహారావు, పమ్మి అశోక్, కోసూరి శ్రీను, పణితి శ్రీను, పల్లపు కొండలు, దర్నా రాజశేఖర్, శీలం చంద్రశేఖర్ రెడ్డి , కొప్పురావూరి శబరినాథ్ , షేక్ సైదా, నర్వనేని అశోక్ , నర్వనేని గోపాలరావు, కట్ల సంతోష్ , గరిడేపల్లి కిషోర్, తెళ్ళూరి వీరయ్య , కట్ల నాగరాజు, కభంపాటి సత్యనారాయణ, ఏదునూరి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన సిపిఐ మహాసభలు

**అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన పువ్వాడ -ఎరుపెక్కిన మధిర పుర వీధులు**

**మధిర/జూలై19(జర్నలిస్ట్ వార్త):** పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్సి పువ్వాడ నాగేశ్వరరావు అన్నారు. సిపిఐ ఖమ్మం జిల్లా 23వ మహాసభలు శనివారం పోటుప్రసాద్ నగర్(రెడ్డి గార్డెన్స్) లో ఘనంగా ప్రారంభమయ్యాయి. 20 మండలాలతో పాటు ఖమ్మం నగరం,మూడు మున్సిపాలిటీలకు ప్రాతినిధ్యం వహిస్తూ 600 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ప్రతినిధులంతా ఎర్రచొక్కాలు, మహిళా ప్రతినిధులు ఎర్ర చీరలు ధరించి రావడంతో మహాసభ ప్రాంగణం అరుణ వర్ణాన్ని పులుముకుంది. ఉ.8 గం. నుండే ప్రతినిధుల నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. మహాసభలో ప్రారంభ సూచికగా సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్సి పువ్వాడ నాగేశ్వరరావు అరుణపతాకాన్ని ఆవిష్కరించగా,అమరవీరుల స్మారక జ్యోతిని మహ్మద్ మౌలాన జోహార్ జోహార్ అనే నినాదాల నడుమ ప్రారంభించారు. గత మహాసభలు జరిగిన వైరా నుండి అఖిలభారత యువజన సమాఖ్య కార్యకర్తలు అమర జ్యోతిని తీసుకురాగా, సిపిఐ నాయకులు ఆ జ్యోతి ని అందుకున్నారు. మహాసభల ప్రారంభం కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు, ఎంఎల్సి నెల్లికంటి సత్యం, సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి




ఎస్కే సాబీర్ పాషా తదితరులు పాల్గొనగా, సంతాప తీర్మాణాన్ని సిద్దినేని కరుణ కుమార్ ప్రవేశపెట్టారు. మహాసభల -ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా వ్యవహరించిన కర్ణాటి రామ్మోహన్ రావు అధ్యక్షోపాన్యాసాన్ని చేశారు. కార్యదర్శి నివేదికను జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ప్రవేశపెట్టారు. సభ ప్రారంభానికి ముందు -అధ్యక్ష వర్గం తీర్మాణాల కమిటీ మహాసభల స్టీరింగ్ కమిటి అర్హతల కమిటి మినిట్స్ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతినిధుల ఆమోదాన్ని తీసుకున్నారు. రెండ్రోజుల పాటు జరగనున్న సభల్లో తొలిరోజు పలు తీర్మాణాలు ఆమోదం పొందాయి. వివిధ మండలాలు, పట్టణ బాధ్యులు కార్యదర్శి నివేదికపై చర్చల్లో పాల్గొన్నారు. అధ్యక్ష వర్గంగా జమ్ముల జితేంధర్ రెడ్డి, మందడపు రాణి, అజ్మీరా రామ్మూర్తి, దొండపాటి రమేష్, మేకల శ్రీనివాసరావు, ఎంగల ఆనందరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘ అధ్యక్ష కార్యదర్శులు కర్ణాటి రామ్మోహన్ రావు, కార్యదర్శి బెజవాడ రవి, బాధ్యులు ఊట్ల కొండలరావు, ఎంఎ రహీం తదితరులు పాల్గొన్నారు.



అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిపెస్టో హామీలు అమలు చేయాలి

## ఎంఆర్పిఎస్, ములుగు జిల్లా నాయకులు వావిలాల స్వామి మాదిగ



**కన్నాయిగూడెం/జులై19(జర్నలిస్ట్ వార్త):**రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిపెస్టో హామీలు అమలు చేయాలని ఎంఆర్పిఎస్, ములుగు జిల్లా నాయకులు వావిలాల స్వామి మాదిగ అన్నారు.ఎంఆర్పిఎస్, ములుగు జిల్లా నాయకులు వావిలాల స్వామి మాదిగ కన్నాయిగూడెం మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాది ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ కన్నాయగూడెం మండల అధ్యక్షులు తిప్పనపల్లి వెంకట్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఆలం జంపయ్య అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వావిలాల స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా సీనియర్ నాయకులు హాజరై మాట్లాడుతూ ఈ నెల 23 తారీకు రోజున గౌరవ శ్రీ మంద కృష్ణ మాదిగ ములుగు జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్న సందర్భంగా వృద్ధుల వితంతుల వికలాంగులకు పెన్షన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టో మాట ఇచ్చి తప్పిందని వికలాంగులకు 6000, రూ, వృద్ధులకు 4000, రూ, వితంతులకు 4000, రూ, ఒంటరి మహిళలకు 4000, రూపాయలు రాష్ట్ర ప్రభుత్వము వెంటనే మంజూరు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వంపై పెన్షన్ దారులతో పెద్ద ఎత్తున ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధపడాల్సి ఉంటుందని డిమాండ్ చేశారు, ఈ సమావేశంలో ఏంపల్లి శంకర్ మాదిగ, ఎంఆర్పి ఎస్ జిల్లా నాయకులు వాసంపల్లి సతీష్ మాదిగ, ఎం ఎస్పీ ములుగు జిల్లా నాయకులు, వికలాంగుల హక్కుల పోరాట సమితి, నాయకులు నల్లబోయిన బిక్షపతి, కోడి అఖిలేష్, వాసంపల్లి దుర్గయ్య, పాలకుర్తి రజిత, తల్లాడి ముత్తమ్మ, పటేల్ శిరీష, బొగ్గుల మాధవ్, మంచాల ఈశ్వరయ్య, పూజారి రామక్క, వాసంపల్లి రామ్ చరణ్, బొగ్గుల శ్రీనివాస్ వాసంపల్లి పులక, తదితరులు పాల్గొన్నారు,

# లాఠీలతో తూటాలతో ఉద్యమాన్ని ఆపలేరు.

**వాపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధానికి యత్నించిన విద్యార్థి సంఘ నాయకులు అడ్డుకున్న పోలీసులు**
**పోలీసులకు విద్యార్థి సంఘ నాయకులకు మధ్య తీవ్రతోపులాట**







**హనుమకొండ/జూలై19 (జర్నలిస్ట్ వార్త):**
లాఠీలతో తూటాలతో ఉద్యమాన్ని ఆపలేరని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు శనివారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బందును జయప్రదం కోరుతూ విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ కాళోజీ జంక్షన్లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడానికి యాత్నించిన విద్యార్థి సంఘ నాయకులను పోలీసులు అడ్డుకోగా పోలీసులకు విద్యార్థి సంఘ నాయకులకు తీవ్ర తోపులాట జరిగింది. ఆగ్రహించిన సంఘ నాయకులు రోడ్డుపై కేటాయించి ధర్నా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ
గత ప్రభుత్వ హయంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా విద్యారంగాన్ని విస్మరించిన సందర్భంలో విద్యార్థులు , నిరుద్యోగులు ఒకటై ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలను ఎండగట్టి ప్రభుత్వాన్ని గద్ద దింపి సాగనంపడం జరిగిందన్నారుప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యావ్యతిరేక విధానాలని అవలంబిస్తుంది. విద్యారంగాన్ని విస్మరించడంలో టిఆర్ఎస్ ,కాంగ్రెస్లకు తేడా ఏమీ లేదని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి విద్యారంగంపై దృష్టి సారించి విద్యాశాఖకు మంత్రిని కేటాయించి పెండింగ్లో ఉన్న 8 వేల కోట్ల పైచిలుకు ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేసి, పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టళ్లకు మిస్ కాస్మోటిక్స్ ధరలను పెంచాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, అద్దె భవనాల్లో నడుస్తున్న సంక్షేమ హాస్టళ్లకు నూతన భవనాలు నిర్మించి ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేద విద్యార్థులకు ఉచిత బస్పాసులను అందివ్వాలని, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు, ఎంఈఓ పోస్ట్లు, డివో పోస్టులు భర్తీ చేయాలని దాంతోపాటు మరోవైపు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో, కళాశాలలో రాష్ట్రవ్యాప్తంగా కొత్త రకమైన దోపిడీకి తెరలేపుతున్నాయని దీని అరికట్టడంలో విద్యాశాఖ విఫలమైందని విమర్శించారు. వేల రూపాయల డొనేషన్లు, లక్షల రూపాయల ఫీజులు, వసూలు చేస్తూ పేద బడుగు బలైన వర్గాల తల్లిదండ్రుల ఆశను ఆసరాగా చేసుకొని మూడు పువ్వులు ఆరు కాయలు ఉన్నచందంగా దందాను జిల్లా కేంద్రంలో నడిపిస్తున్నారని జీవో నెంబర్ 92, ప్రకారం ఒలంపియాడ్, డీజీ, టెక్నో, అన్న ముద్దు పేర్లు పెట్టవద్దు అన్న ప్రభుత్వ నిబంధన ఉన్నప్పటికీ దాని తుంగలోకి స్మార్ట్ పేర్లు పెట్టుకొని అదనంగా ఫీజులు దండుకుంటున్నారని.. పాఠ్యపుస్తకాల రూపంలో లక్షల రూపాయలు దండుకుంటున్నారని.. కళాశాలలో సైతం ప్రభుత్వ నియమ నిబంధనలు తుంగలో తొక్కి ఒక పర్మిషన్ పై రకరకాల క్యాంపస్లు నడిపిస్తూ కొన్ని కళాశాలలో ల్యాబ్, సరైన ఇన్ఫ్రాస్ట్రక్చర్, విశాలమైన తరగతి గదులు, క్వాలిఫైడ్ లెక్చరర్స్ లేకుండానే పుట్టగొడుగుల పుట్టుకస్తూ అకాడమీల పేర్లతో అందంగా దోపిడి చేస్తున్నారని వీటిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని పిలుపునిస్తూ ఈ సమస్యల పరిష్కారం కోసం జులై 23న జరిగే విద్యాసంస్థల బందును అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు బందుకు సహకరించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు
ఐస్టాలిన్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ,జిల్లా సహాయ కార్యదర్శి బి రెడ్డి జశ్వంత్. గణేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భాను ప్రసాద్, కుక్కల కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి బొజ్జు జ్యోతి. కసరబోయిన రవితేజ. జిల్లా సమితి సభ్యులు శ్రీపతి వినయ్, అనిల్, రాథోడ్, రాజు, అమ్రిష్, అభినవ్ రెడ్డి, పిడిఎస్యు జిల్లా నాయకులు హనంకొండ జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ జిల్లా కమిటీ సభ్యులు డానియల్ నాయకులు సాయి హర్షత్ పృథ్వీ నందు సిద్దు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.మరో పిడిఎస్యు నాయకులు వి కావ్య. బి గణేష్. వినయ్ మరో పి డి ఎస్ యు నాయకులు నాయకులు సాయి ఏఐఎస్బి జిల్లా నాయకులు ఎండి అయాన్ లు పాల్గొన్నారు

# నేను ఎవరికీ భయపడేది లేదు...

## కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కి బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్ట్రాంగ్ కౌంటర్



**హుజురాబాద్/జులై19(జర్నలిస్ట్ వార్త):**
హుజురాబాద్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శామీర్‌పేట్‌లోని ఈటల రాజేందర్ ఇంటికి శనివారం కార్యకర్తలు భారీగా చేరుకున్నారు.ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఈటల రాజేందర్ మాట్లాడారు. హుజురాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా అని ఉద్ఘాటించారు. ఇక నుంచి అక్కడ స్ట్రైట్ ఫైట్ ఉంటుందని.. స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉండదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. అప్పుడు కేసీఆర్ తన విషయంలో చేసింది అదేనని గుర్తుచేశారు. అయినా హుజురాబాద్ బిడ్డలు తనను కాపాడుకున్నారని ఉద్ఘాటించారు. తాను అలాగే వారిని కాపాడుకుంటానని మాటిచ్చారు. దక్షిణ భారతదేశంలో తన నియోజకవర్గానికి నేరుగా వచ్చి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశం పెట్టారని గుర్తుచేశారు ఎంపీ ఈటల రాజేందర్.
శత్రువుతో కొట్లాడవచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకొనే వారితో పోరాటం చేయలేమని విమర్శించారు. భారతీయ జనతా పార్టీలో అన్నిరకాల అంశాలని పరిగణనలోకి తీసుకుంటారనే ఈ పార్టీలో చేరానని చెప్పుకొచ్చారు. తెలంగాణలో తాను తొక్కని ఇంటి గడప లేదని.. తనకు తెలియని వారు లేరని... బీసీ బిడ్డగా తాను మంత్రి పదవులు పొందానని గుర్తుచేశారు. దేశ ప్రధాని మోదీ వ్యక్తుల కోసం కాకుండా.. వ్యవస్థ నిర్మాణం కోసం పని చేస్తున్నారని నొక్కిచెప్పారు. మనమంతా దేశ ధర్మం కోసం కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని.. వారు ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని అని విమర్శించారు ఎంపీ ఈటల రాజేందర్.కచ్చితంగా హుజురాబాద్ వస్తా.. మీ వెంట ఉంటానని హామీ ఇచ్చారు. తనను ఏడుసార్లు గెలిపించారని... ఎవరికీ భయపడేది లేదని ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో చిన్న మనస్కులు, కురుస మనస్తత్వం ఉన్న వాళ్లు ఉంటారని తెలిపారు. వాళ్లు కడుపులో కత్తులు పెట్టుకొని ఉంటారని.. అలాంటిది వారితో యుద్ధం చేయడం కష్టమే కానీ ఎదురెళ్లి నిలబడాలని చెప్పుకొచ్చారు. ఇక నుంచి హుజురాబాద్‌లో ప్రతి మండలానికి ఒక కార్యాలయం ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ,కేసీఆర్ లాంటి వాళ్లతో తాను కొట్లాడానని గుర్తుచేశారు. సముద్రంలో తుపాన్ వచ్చే ముందు సైలెంట్‌గా ఉంటుందని చెప్పుకొచ్చారు. తన లాంటి వాళ్లు మాట్లాడితే సమాజం రియాక్ట్ అవుతుందని.. తాను ప్రజల నుంచి వచ్చిన వాడినని, ప్రజలే తనకు న్యాయ నిర్ణేతలని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# విశ్వశాంతి లో బోనాలు వేడుకలు







**సత్తుపల్లి/జూలై19(జర్నలిస్ట్ వార్త):**
బోనం అనగా భోజనం అని అర్థం. దేవునికి సమర్పించే నైవేద్యంగా దీనిని భావిస్తారు. తెలంగాణ ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించే బోనాలు పండుగను శనివారం విశ్వశాంతి ప్లే స్కూల్ లో నిర్వహించారు.బోనాలు కుండలను పసుపు, కుంకుమ, వేప రెమ్మలతో అలంకరించారు. పూజలు అనంతరం విద్యార్థులు పోతురాజు, పోలేరమ్మ, మారెమ్మ, అంకాలమ్మ వేషధారణలో నెత్తిన బోనాలు పెట్టుకుని , వేప రెమ్మలు చేతపట్టి బోనాల పాటలకు లయబద్ధంగా నృత్యాలు చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాణి వివేకానంద విద్యాలయంలో ఘనంగా బోనాల జాతర

**అట్టహాసంగా జరిగిన బోనాల పండుగ**
**ముఖ్య అతిథులుగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ కోటేశ్వరావు సార్ ప్రిన్సిపల్ వాణి**



**వైరా/జూలై19(జర్నలిస్ట్ వార్త):** వైరా లోగల వాణి వివేకానంద విద్యాలయంలో ఆషాడమాస సందర్భంగా శనివారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాలలో మహిళా టీచర్స్ బోనాలు తయారుచేసి అమ్మవారి విగ్రహాలను అలంకరించి పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో బోనాల వేడుకలను ప్రారంభించారు ఈ యొక్క బోనాలు వేడుకలకు ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరావు సార్, ప్రిన్సిపాల్ వాణి హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకమైన పండుగ బోనాలు అని ఈ యొక్క పండుగ మన సొంత రాష్ట్రంలో జరుపుకోవడం చాలా ప్రత్యేకతతో కూడుకున్నదని మన ఆచార సాంప్రదాయాలకు బోనాల పండుగ ఇలాంటి పండుగ వేడుకలను మన పాఠశాలలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని వారు తెలియజేశారు అనంతరం పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి ఈ కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ గింజుపల్లి జనార్ధన్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 24 తారీఖున ఖమ్మం రానున్న మంద కృష్ణ మాదిగ



**ఖమ్మంబ్యూరో/జూలై19(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం నగర కేంద్రం డివిజన్ రమణగుట్ట ప్రాంతానికి మంద కృష్ణ మాదిగ రానునట్లు ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూరు గంటి అంజయ్య,తూరుగంటి రామన్న ఎం ఎస్ పి నగర అధ్యక్షులు, బుట్టి నాగేశ్వరరావు తెలిపారు. శనివారం వారుఅట్లాడుతూ వికలాంగులకు 6000 పెన్షన్ పెంచాలని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు ఆసరా, చేయూత పెన్షన్ దారులకు తక్షణమే పెన్షన్ పెంచాలని ప్రధాన డిమాండ్ తో సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఖమ్మం ప్రాంతంలో ఉన్న వికలాంగులు, వృద్ధులు, వితంతువులు ఆసరా, చేయూత పెన్షన్ దారులు పెద్ద ఎత్తున తరలి వచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నగర కార్యదర్శి, చాగంటి నరసింహారావు డివిజన్ అధ్యక్షులు రాయబారపు బాలరాజు వికలాంగులు, వృద్ధులు, వితంతువులు ఎరుకుల లక్ష్మి, పగిడిపల్లి సుహాసిని, తూ రు గంటి బొందమ్మ, గుండమ్మల నరేష్, జైపాల్, జంగిలి సువార్తమ్మ, బండారు సుజాత, లింగం వెంకటమ్మ, జక్కుల గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అభయాసం అమలు చేయాలి

**మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ**



**ధర్మసాగర్/జూలై19 (జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అంబేద్కర్ అభయ హస్తం అమలు చేస్తామని ఇప్పటివరకు అమలు చేయలేదని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ. శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎస్సీలకు పది లక్షలు దళిత బందు ఇస్తే, చేవెళ్ల లో ఎస్సీ డిక్లరేషన్ ద్వారా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అంబేద్కర్ అభయ హస్తం ప్రతి దళిత కుటుంబానికి పన్నెండు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు హామీలకే పరిమిత మైందని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎస్సీలకు పది లక్షలు రిలీజ్ చేసిందని కలెక్టర్ అకౌంట్ లో ఉన్న అమౌంట్ విడుదల చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన అంబేద్కర్ అభయ హస్తం పన్నెండు లక్షల రూపాయలు హామీనీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు.లేనియెడల మాదిగ హక్కుల పరిరక్షణ సమితి సంఘం ద్వారా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజా వ్యతిరేకత తీసుకొచ్చి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు,నారాయణరావు,గోపి, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పీఆర్టీయూ టీఎస్ సంఘం తోనే సాధ్యం

**-జిల్లా అధ్యక్షులు మందల తిరుపతి రెడ్డి**

**ధర్మసాగర్/జూన్19(జర్నలిస్ట్ వార్త):** ఉపాధ్యాయ సమస్యలు పీఆర్టీయూ టీఎస్ సంఘం తోనే సాధ్యం అని జిల్లా అధ్యక్షులు మందల తిరుపతి రెడ్డి అన్నారు. 2025-26 సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం ధర్మసాగర్ మండలంలోని మలక్పల్లి ,పెద్దపెండ్యాల , తాటికాయల, నారాయణగిరి , ధర్మపురం పాఠశాలలకు సందర్శించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు మందల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ అన్నిరకాల పెండింగ్ బిల్లులు, 2003 ఉపాధ్యాయులకు సి పి ఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ అమాలు చేయాలని ,పెండింగ్ లో ఉన్న ఐదు డి ఏ లను వెంటనే మంజూరి చేయాలని,ఉపాధ్యాయులందరికీ కాష్ లెస్ హెల్త్ కార్డులు , హెచ్ ఆర్ ఎ పెంపు ,మెరుగైన పీ ఆర్ సి సాధిస్తామని తెలిపారు.రాష్ట్రంలో నెలకొన్న ఉపాధ్యాయుల సమస్యల సాధన కొరకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పీఆర్టీయూ లో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు అనిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అజ్మీరా జాన్ సింగ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమారస్వామి,వాల్యా నాయక్ , మండల సహ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. .


# ఏ రాష్ట్రంలో లేని ప్రత్యేక సంక్షేమ పథకాల అమలు

**పేద ప్రజల ఆకలి తీర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. 10ఏళ్లలో రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు.**

**కొంత మంది పనికిమాలిన, పసలేని విమర్శలు చెస్తున్నారు. వాళ్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు కనిపించడం లేదు.**

**బిఆర్ఎస్ నాయకులు 10ఏళ్ళు అధికారంలో ఉండి తెలంగాణ వనరులను దోచుకున్నారు**

**వేల ఎకరాలు, వేల కోట్లు అవినీతి అక్రమాల ద్వారా సంపాదించారు.**






**ధర్మసాగర్/జూలై 19(జర్నలిస్ట్ వార్త):** దేశంలో ఎక్కడా లేని ప్రత్యేక సంక్షేమ పథకాలను అమలు చేస్తన్న తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో శనివారం రైతు వేదికల నందు ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్బంగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణి చేసి నూతన రేషన్ కార్డుదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ధర్మసాగర్ మండలానికి సంబందించిన 17మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 8లక్షల 01వెయ్యి 500రూపాయల విలువగల చెక్కులను పంపిణి చేశారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ, బిఆర్ఎస్ నాయకులు 10ఏళ్ళు అధికారంలో ఉండి తెలంగాణ వనరులు దోచుకున్నారని ఆరోపించారు. వేల ఎకరాల భూములు, వేల కోట్ల రూపాయలను అవినీతి అక్రమాల ద్వారా కూడబెట్టుకొని ఇవాళ కేసులు ఎదుర్కొంటున్నది ఎవరని ప్రశ్నించారు. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కూలిపోవాడనికి కారణమై కేసీఆర్ విచారణ ఎదుర్కొంటున్నాడు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా అనేకమంది జీవితాలను ఆగం చేసిన కేటీఆర్ విచారణ ఎదుర్కొంటున్నాడు. మద్యం కుంబకోణంలో జైలు ఊసలు లెక్కపెట్టి వచ్చింది కవితగారు ఇలా కుటుంబం మొత్తం కేసుల్లో ఇరుక్కొని మళ్ళీ సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్వకుంట్ల కుటుంబం మొత్తం తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వనరులను దోచుకున్న పాపానికి, తెలంగాణ ప్రజలను మోసంచేసిన పాపానికి ఏదో ఒక రోజు జైలు ఊసలు లెక్కపెట్టే పరిస్థితి వస్తుందని జోస్యం చెప్పారు.హన్మకొండ జిల్లాలో 12వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని, 25వేల 349 మంది కొత్త సభ్యుల చేర్పులు జరిగాయాని,ధర్మసాగర్ మండలంలో 924కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని, 2119మంది పేర్ల చేర్పులు జరిగాయాని తెలిపారు. ఇంకా కొత్త రేషన్ కార్డు రాని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏవిధమైన పరిమితులు లేకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు అందుతాయని అన్నారు. ముదున్నర ఏళ్ళు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. మహిళకు ఫ్రీ బస్ సౌకర్యం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సబ్సిడీ, ఇప్పుడు కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలను అందిటున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని పేద వర్గాల ఆకలిని గుర్తించి వారికీ కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులకు 13వేల 500కోట్ల రూపాయల ఖర్చుతో 3కోట్ల 10లక్షల మందికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పేదలందరికి ఇల్లు ఇవ్వాలనే సంకల్పంతో ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణానికి 22వేల 500కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు. అందులో భాగంగానే నియోజకవర్గానికి 3500 ఇల్లు వచ్చాయని, ఈ రోజు ఏ గ్రామానికి వెళ్లిన పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కనిపిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా వస్తాయని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఎవరూ కూడా పథకాల అమలులో ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు అందుతాయని తెలిపారు. కేవలం 9రోజులలోనే 64లక్షల మంది రైతుల ఖాతాలలో 9వేల కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం ద్వారా జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. 25లక్షల మందిరైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ, సన్నాలకు 500రూపాయల బోనస్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వివరించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్, సదానందం,ఎంపీడీవో, అనిల్ కుమార్ డిఎస్ఓ, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## కల్వకుంట్ల కుటుంబం మొత్తం తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి.

**ఎంఎల్ఏ కడియం శ్రీహరి.**




**వేలేరు/జులై19(జర్నలిస్ట్ వార్త):**దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమపథకాలను అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని మాజీఉపముఖ్యమంత్రి స్టేషన్ మన్ ఎంఎల్ఎ కడియం శ్రీహరి అన్నారు. శనివారం వేలేరు మండలకేంద్రంలోని రైతువేదికలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి హాజరై 493 రేషన్ కార్డులను 9మందికి ముఖ్యమంత్రి సహాయనిధి లబ్దిదారులకు 3లక్షల 51 వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీచేశారు. ఈసందర్భంగా కడియం మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ నాయకులు 10 ఏళ్లు అధికారంలో ఉండి తెలంగాణ వనరులు దోచుకున్నారని ఆరోపించారు, వేల ఎకరాల భూములు వేల కోట్ల రూపాయలను అవినీతి అక్రమాల ద్వారా కూడబెట్టుకొని ఇవాళ కేసులు ఎదుర్కొంటున్నది ఎవ్వరని ప్రశ్నించారు. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కూలిపోవడానికి కారణమైన కెసిఆర్ విచారణ ఎదుర్కొంటున్నారని, ఫోన్ ట్యాపింగ్ ద్వారా అనేక మంది జీవితాలను ఆగం చేసిన కెటిఆర్ విచారణ ఎదుర్కొంటున్నారు, మద్యం కుంభకోణంలో జైలు ఊచలు లెక్కబెట్టింది కవిత ఇలా కల్వకుంట్ల కుటుంబం మొత్తం వివిధ కేసుల్లో ఇరుక్కొని మళ్లీ సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ కల్వకుంట్ల కుటుంబం మొత్తం తెలంగాణ ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, 200 యూనిట్లు ఉచిత విద్యుత్,, 500 రూపాయల గ్యాస్ సబ్సిడి నిరుపేదలకు సన్నబియ్యం నూతన రేషన్ కార్డులు 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రైతులకు రైతు భరోస లాంటి సంక్షేమపథకాలు అందిస్తుంటే చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, తహశీల్దార్ కోమి, ఎంపిడిఓ లక్ష్మీ ప్రసన్న ఎంపిఓ భాస్కర్, డిప్యూటి తహశీల్దార్ వేణుగోపాల్, ఆర్ ఐ సురేందర్, వేలేరు మండలమాజీ ప్రజాప్రథినిధులు, లబ్దిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రైల్వే బ్రిడ్జి నిర్మాంచాలని కేంద్ర మంత్రికి వినతిపత్రం బిజెపి




**ధర్మసాగర్/జూలై19(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని కరుణాపురం నుండి ఐనవోలు క్షేత్రానికి గల దారిలో కరుణాపురం వద్ద గల రైల్వే గేట్ వల్ల చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇట్టి రైల్వే ట్రాక్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి లేదా అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాంచాలని కోరుతూ శనివారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ గారిని మరియు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి శ్రీ కిషన్ రెడ్డి ని కలిసి మాజీ మంత్రి శ్రీ గుండె విజయరామారావు గారి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ధర్మసాగర్ మండల బిజేపి అధ్యక్షుడు బైరపాక కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బొజ్జపెల్లి సుభాష్, జిల్లా నాయకులు పెరుమాండ్ల అమరెందర్ రెడ్డి గాజుల సంపత్ ప్రధాన కార్యదర్శులు బచ్చు శివ ప్రసాద్ రెడ్డి సాయం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా శ్రీ నారాయణ హై స్కూల్ లో ఘనంగా బోనాల ఉత్సవాలు



**గణపురం/జులై19(జర్నలిస్ట్ వార్త):** శ్రీ ఆదర్శవాణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో శ్రీ నారాయణ హై స్కూల్ లో సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన బోనాల వేడుకలు, పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు చురుకు గా పాల్గొనడం తో శనివారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల అధినేత శ్రీ నాగనబోయిన రవి గారు మాట్లాడుతూ: ఈ తరహా సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సంప్రదాయాల పట్ల అవగాహన పెంచి వారి వ్యక్తిత్వ వికాసానికి దోహద పడతాయని పేర్కొన్నారు. ఈ విజయవంతమైన వేడుకలను మరపురాని స్మృతులుగా మార్చిన ప్రతి ఒక్కరికి వారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్/ప్రిన్సిపాల్ పోతుగంటి శశిధరచారి, అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ స్వప్న చారి , ఓవరాల్ ఇంచార్జ్ కె. స్వామి, కల్చరల్ యాక్టివిటీ ఇంచార్జీలు ఏ ఉపేంద్ర, కె. స్రవంతి, వి. దీప్తి, ఆర్. రమ, జి రాధిక ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పి టి మాస్టర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుర్రేవుల పాఠశాలలలో నోట్బుక్స్, బ్యాగుల వితరణ

**సినాప్సిస్ సంస్థ అభినందనీయ సేవలు.**



**కన్నాయిగూడెం/జూలై19(జర్నలిస్ట్ వార్త):** సినాప్సిస్ సంస్థ ఆర్థిక సహకారంతో యునైటెడ్ వే హైదరాబాద్ వారి భాగస్వామ్యంతో కన్నాయిగూడెం మండలంలోని గుర్రేవుల ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలను దత్తత తీసుకుని విద్యార్థులకు శనివారం నోట్స్ బుక్స్, బ్యాగులు, స్టేషనరీ సామగ్రి పంపిణీ చేశారు. ములుగు జిల్లా కోఆర్డినేటర్ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా కన్నాయిగూడెం తహసీల్దార్ సర్వర్ హాజరయి. సంస్థ సేవలను ప్రశంసిస్తూ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వంగ పాపయ్య, ఓదెల వేణుగోపాల్, ఉపాధ్యాయులు జమున, శ్యాం సుందర్, కవిత, రవీందర్, రమేష్, పీఈటీ కుమారస్వామి, సీఆర్పీ రమేష్ లు సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నర్సమ్మ, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సెలవు దినాలను పాటించని ప్రైవేట్ విద్యా సంస్థల పైన చర్యలు తీసుకోవాలని ఆదనపు కలెక్టర్ పిఎన్ శ్రీనివాస్ రెడ్డి కి టీ పి టి ఎఫ్ వినతి పత్రం.



**ఖమ్మం బ్యూరో/జూలై19(జర్నలిస్ట్ వార్త):** ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ప్రభుత్వ సెలవు దినాలను పాటించాలని, గడిచిన రెండో శనివారం అనగా 12/7/2025 సెలవు దినమైనప్పటికీ, ఉద్దేశపూర్వకంగా ప్రైవేట్ విద్యా సంస్థలు స్కూలు నడిపిన దృశ్య, అట్టి విద్యా సంస్థల పైన గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈరోజు ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ పిఎన్ శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతి పత్రం ఇచ్చిన తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం (టీపీటీఫ్)
ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు. ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ సెలవు దినాలను పాటించాలని, విద్యాశాఖ నిబంధనలకు లోబడని ప్రవేట్ విద్యా సంస్థ పైన చర్యలు తీసుకోవాలని టిపిటిఎఫ్ నాయకులు అన్నారు.అదనపుకలెక్టర్ ని కలిసిన వారిలో టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొరకొప్పురామారావు, జిల్లా కార్యదర్శి చౌహాన్ చౌదరి, జిల్లా సభ్యులు ఈ. సురేష్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ లేకుండా తిరగగలరా కెటిఆర్?:జగ్గారెడ్డి



%బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు సెక్యూరిటీ లేకుండా బయట తిరగగలరా? అని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి (జగ్గా రెడ్డి) ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మగాడైతే రా ..అంటూ కెటిఆర్ సవాల్ చేయడం పట్ల జగ్గారెడ్డి శనివారం విలేకరుల సమావేశంలో తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రేవంత్ నాటు కోడి అయితే, కెటిఆర్ బ్రాయిలర్ కోడి లాంటి వారని ఆయన దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అనవసరంగా రెచ్చగొట్ట వద్దని ఆయన హితవు పలికారు.

## ఈ నెల 21వ తేదీ సోమవారం రాష్ట్ర మంత్రుల పర్యటన

**జిల్లాలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరగనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి/జూలై19(జర్నలిస్ట్ వార్త):** ఘోరి కొత్తపల్లిలో కొత్తగా నిర్మించిన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం, గణపురంలో పోలీస్ సర్కిల్ కార్యాలయం, చెల్పూర్ బస్ స్టాండ్, గ్రంథాలయ భవనం, టాస్క్ ఆధ్వర్యంలో యూత్ శిక్షణా కేంద్రం ప్రారంభోత్సవాలు జరగనున్నాయని సంబంధిత శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే, లబ్ధిదారులకు ఇందిరమ్మ రెండు పడకగదుల ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.ప్రతి కార్యక్రమం సజావుగా జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మంత్రుల పర్యటన విజయవంతం చేయడానికి అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మీ, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.